# తప్పటడుగు

'అనూరాధ'



అది సంధ్యాసమయం. చల్లని పిల్లగాలి మెల్లగా వీస్తోంది. అస్తమిస్తున్న సూర్యబింబం అగ్నిగోళంలా గోచరిస్తోంది. సముద్రం హోరుమని ఘోషిస్తోంది. ప్రకృతి చాలా ఆహ్లాదకరంగా రమణీయంగావుంది. ఉవ్వెత్తుగా, హోరున విరిగిపడే కెరటాలు ముందుకూ, వెనక్కూ ఉయ్యాల లూగుతున్నాయి. సముద్రంమీదనుంచి పయనించే చల్లనిగాలి ప్రతివారి మనస్సులనూ చల్లపరుస్తోంది చిన్నపిల్లలు కెరటాలతో ఆడుకుంటున్నారు. కెరటాలు పవిత్రమపాదాలను తడుపుతూంటే, తీరంలో ఉన్న పిల్లలందరూ, మితిమీరిన ఆనందంతో చప్పట్లుచరుస్తూ కేరింతలు కొడుతున్నారు. కెరటం వెనక్కుపోగానే తడి ఇసుకను తమ బుల్లి బుల్లి చేతుల్లో ఇరికించుకుని గవ్వలకోసం, ఆల్చిప్పల కోసం వెతుకుతున్నారు. ఆనందోత్సాహంలో ఉషారుగా కేకలు పెడుతున్నారు. మరికొంతమంది పిల్లలు తీరంనుంచి తడిఇసుకను తెచ్చి ఒకకుప్పగా ప్రోగు చేసుకుంటున్నారు, ఆ ఇసుకతో గుజ్జనగూళ్ళు కట్టుకుని పెద్దభవనాన్ని నిర్మించిన లక్షాధికారల్లే మురిసిపోతున్నారు. మెరీనాబీచి అందమైన అమ్మాయిలతో హుషారైన యువకులతో, సామాన్యగృహిణులతో. అల్లరిచేస్తూ గంతులువేసే పిల్లలతో. రంగులు మార్చే రాజకీయనాగులతో . ఇల్లా ఎన్నోరకాల వ్యక్తులతో ఎంతో అందంగా కనబడుతోంది. క్రొత్తగా పెళ్ళయిన జంటలతో ఆ వీధి అందం మరింత ఇనుమడించింది. సమిష్టికుటుంబంలోని దంపతులు కొందరు ఆ సాగరం ఎదుటకూర్చుని, తమ సంసార సాగరం కష్టసుఖాలను సీరియస్‌గా చర్చించుకుంటున్నారు. తమ కష్టసుఖాలు సమస్యలు పిల్లలయెదురుగాకానీ, కుటుంబసభ్యుల యెదురుగా కానీ చర్చించటం ఇష్టంలేక ఇల్లా బీచికివచ్చి ఆ ప్రశాంతమైన వాతావరణంలో ఒకరిభావాలు మరొకరు చదవడానికి, ఒకరిమనస్సులు మరొకరు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అమ్మకానికి ఎన్నో రకాల ఆటబొమ్మలు, ప్లాస్టిక్ సామానులు, రకరకాల సామగ్రిని ఎదురుగా పెట్టుకొని ఒక ప్రక్కగా కూర్చున్నారు. వ్యాపారస్థులు వీళ్ళల్లోకి పరుగులుతీస్తున్న పిల్లల్ని పెద్దలు మందలించి వెనక్కు లాగుతున్నారు. కవులూ, చిత్రకారులూ తమభావాలకూ ఊహలకూ అందంగా రూపకల్పన చేస్తున్నారు. అందమైన అమ్మాయిలు సీతాకోకచిలుకల్లాగా అలంకరించుకుని చిరునవ్వులు చిందిస్తున్నారు, కాలక్షేపంకోసం అక్కడికి చేరేవారు కొంతమంది, చల్లనిగాలికోసం చేరేవారు మరికొందరు, పగలంతా శ్రమించిన గృహిణులకు ఆఫీసుల్లో అలసిపోయిన ఉద్యోగస్తులకు చదువులతో మెదడువేడెక్కిన విద్యార్థులకు, అశాంతితో అలమటించే నిరుద్యోగులకు. చల్లనిగాలి హాయినిస్తుంది. పేదలకూ, అన్నివర్గాలవారికీ అందుబాటులో వుండే కాలక్షేపమే బీచి ఆచల్లనిగాలి, ఆప్రశాంత వాతావరణం ప్రాణానికి హాయిగావుంటుంది.

జనసమ్మర్దం లేనిచోట, ఒకప్రక్కగా కూర్చుని కబుర్లాడుకుంటున్నారు. కాంతీ-సురేష్

"కాంతీ! ఈరోజు నాకెంత ఆనందంగా ఉందో తెలుసా?" సంవత్సరం క్రిందట మనిద్దరం ఎవరికెవరమో... సంవత్సరంముందు, ఇదేరోజు మనిద్దరి జీవితాలు ముడిపడ్డాయి. కష్టసుఖాల్లో భాగం పంచుకుంటూ పాలూ నీళ్ళలాగా కలసిపోయ్యాము. జీవితాంతం మనిద్దరం ఇల్లాగే ఒకర్నొకరు అర్థం చేసుకుంటూ, మన్నిస్తూ, తోడూనీడగా కలిసి బ్రతకాలి-ఏమంటావు? మృదువుగా అడిగాడు సురేష్.

"ఈరోజు మన పెళ్ళిరోజు కదండీ? జీవితంలో చాలా విలువైనరోజు ఇది మీలాంటి ఉన్నత భావాలూ, సంస్కారం కలిగిన ఉత్తముడిని భర్తగా పొందగలిగిన అదృష్టమంతా నాదే భార్యమనస్సును అర్థంచేసుకుని, గౌరవించే సహృదయం ఎంతమంది భర్తల్లో వుంటుంది? మీ చల్లని నీడన నాబ్రతుకు నందనవనంలా సుగంధాలు వెదజల్లుతూ గడిచిపోతుందనే నమ్మకం నాకువుంది, మనం ఈ సంవత్సరంనుంచీ కనీసం ఒక్కచిన్న కలహమైనా లేకుండా ఎంతో ప్రశాంతంగా కాలం గడిపామంటే దానికి మీ మంచితనం, మీ సహృదయమే కారణం ఇందులో నాదేముంది చెప్పండి - ఇదంతా మీ చలువే!" మెరుస్తూన్న కళ్ళతో గర్వంగా పలికింది కాంతి.

"కాంతీ, అల్లాఅనకు. భార్యాభర్త లిద్దరూ సుఖంగా బ్రతుకు గడపగలగడం, ఏచీకూ చింతా లేకుండా నవ్వుతూ బ్రతకడం ఒక్కరిమీదే ఆధారపడి వుండదు. అది భాగస్వాము లిద్దరిమీదా ఆధార

పడి వుంటుంది. అన్నాడు ఆలోచిస్తూ.

'అల్లా అనకండి. ప్రతి స్త్రీ' జీవితంలో కోరేది భర్త ఆదరణ, అనురాగం. ఆ రెండూ లోపించిన నాడు ఆమె మనుగడకే అర్థంలేదు భర్త అధికారం అహంకారంతో భార్యను లొంగదీసు కోవడానికి ప్రయత్నిస్తే, వారి దాంపత్యం నరకంగా మారు తుంది భర్త శాసించడం, అధికారం ప్రదర్శించడం, లోకువ చేయడం, అనుమానించడం, అవమానించ డం - వీటివల్లే ఆలుమగల మధ్య మమత సన్న గిల్లి, అపార్థాలకూ, అశాంతికీ కారణాలవుతాయి. కానీ నా అదృష్టం వల్లే ఈ గుణాల నీడకూడా మి మీద పడలేదు. మి లాంటి ఉన్నతుడిని భర్తగా పొందగలిగాను. నా బాగోగులు నా మంచిచెడ్డలు, కష్టసుఖాలు నాకంటే మీరే ఎక్కువ శ్రద్ధ చూపు తున్నారు. ఈ భాగ్యం పొందగలగడం నా పూర్వ జన్మ సుకృతం."

శాంతిమాటలకు సమాధాన మివ్వలేదు సురేష్. ఆ మెత్తటి ఇసుకలో గీతలుగీస్తూ నిశ్శబ్దంగా కూర్చున్నాడు. కనుచీకటి పడుతోంది. సూర్యుడు తప్పుకున్నాడు. జాబిల్లి ఉదయించింది

చీకటి పడుతోంది శాంతీ ఇంక ఇంటికి పోదామా?' ఇసుక దులుపుకుంటూ లేచి నిల బడ్డాడు సురేష్ శాంతికూడా లేచి చెప్పులు తొడు క్కుంది. అంతవరకూ, దూరంనుంచీ వీరిద్దరినే గమనిస్తున్న ఒక యువకుడు పెద్ద పెద్ద అంగలతో వారి దగ్గరకు వచ్చాడు. "హల్లో! శాంతి! బాగు న్నావా? నేను జ్ఞాపకం ఉన్నానా" వెకిలిగా నవ్వుతూ ప్రశ్నించాడు.

ఎదుటి వ్యక్తిని చూడగానే షాక్ తగిలినట్లు రెండడుగులు వెనక్కు వేసిందిఒక్కసారి బిగుసుకు పోయింది. ఆమె కన్నుల్లో భీతీ కంగారు కొట్ట వచ్చినట్లు కనిపిస్తున్నాయి .. "ఆఁ బాగానే వున్నాను అంది ప్లానవదనంతో. హృదయంలో చెలరేగే కల్లోలం వల్ల స్వరం కొంచెం వణికింది

భర్తవైపు చూస్తూ పలికింది. "ఏమండీ! ఇతను మావూరివాడే... సారథి అని.. " ఆ పైన మాటలు దొరకలేదు

"శాంతికి చాలా ముఖ్యమైనస్నేహితుడిని లెండి పెద్దగా నవ్వాడు సారధి

"అల్లాగా! చాలా సంతోషం సారధిగారూ శాంతికి స్నేహితుడైన మీరు నాకు కావల్సిన వారే" చేతులు కలుపుతూ సుస్మితంగా అన్నాడు సురేష్.

షూర్, ష్యూ మిష్టర్! అందుకేగా శాంతిని మిమ్మల్ని వెతుక్కుంటూ వచ్చాను." అన్నాడు సారధి ఆదోరకంగా చూస్తూ.

"మి సహృదయానికి నా జోహార్లు, సారధిగారూ ఇదిగో యీ కార్డులో మా అడ్రస్సువుంది. మీకు వీలయితే తప్పకుండా మా ఇంటికి రండి స్నేహితురాలి ఇంట్లో ఆతిథ్యం పొందకుండా వెళ్ళ కూడదు సుమా. చూడండి చాలా చీకటి పడింది మే మిక ఇంటికి వెళ్ళాలి మాకిక సెలవు ఇప్పిస్తారా మర్యాదగా అన్నాడు సురేష్

అదేమిటండీ అంతగా చెప్పాలానా? మి కోపం కాకపోయినా శాంతికోసమైనా రాకతప్పదుగా వ్యంగ్యంగా పలికాడు సారధి.

సభ్యతకు విరుద్ధంగావున్న అతని మాటలకు సురేష్‌కు చిరాకు కలిగింది.

మౌనంగా ఇంటిముఖం పట్టారు శాంతీ, సురేష్. 'ఏమండీ. మీతో కొన్ని సంగతులు చెప్పాలండీ' బెరుకుగా అంది శాంతి. శాంతి మాటలు విన్న సురేష్ చిన్నగా నవ్వాడు, ఏముంటాయి నీ మాటలు? నన్ను అస్తమానం పొగడటమేగా నీ పని. దీనితో మాట్లాడి చాలా అలిసిపోయ్యావులే కాని ఇప్పుడింకేమి మాటలువద్దు ప్రొద్దుటినుంచీ తీరికలేని పనితో, మధ్యాహ్నం పార్టీతో బాగా నలిగిపోయ్యావు డార్లింగ్. ఏది ఏమైనా మనపెళ్ళి రోజు ప్రశాంతంగా, హాయిగా గడిచిందికదూ అన్నాడు సురేష్.

వీధి తలుపు దబదబా బాదిన చప్పుడయింది. శాంతి గబగబా వచ్చి తలుపు తెరచింది. ఎదురుగా నిలబడిన వ్యక్తిని చూచి నిర్ఘాంతపోయింది. సారధీ! నువ్వా? నీరసంగా పలికింది. సారధి లోపలకువచ్చి కుర్చీలో దర్జాగా కాలుమీద కాలు వేసుకుని కూర్చున్నాడు

"శాంతీ! మి శ్రీవారు ఇంకా నిద్రలేవలేదా?' ఏదో ఫైలు తిరగేస్తూ ప్రశ్నించాడు.

ఏం ఎందుకు? ఆయనతో నీకేంపని కావల్సి వచ్చింది? ఆయన నీ కేమన్నా వుద్యోగం ఇప్పిం చాలా? ఏ సహాయంకోరి వచ్చావు ఇదిగో సారధీ మర్యాదగా చెప్తున్నాను విను ఆయన ఆఫీసరుకదా అని ఏదన్నా ఉద్యోగ ప్రయత్నంమీద వచ్చివుంటె నీ కా సహాయం ఎంతమాత్రం జరగదనీ. వచ్చిన దారినే తిరగి వెళ్ళవచ్చనీ చెప్తున్నాను" చిరాకు కనపర్చింది శాంతి.

"అదేమిటిశాంతీ, అల్లా కసురుకుంటావు? అతిథి మర్యాద లేకపోతేమానే వచ్చిన మనిషిని వెళ్ళ మనే నీ ధీమా ఏమిటో చూస్తాను, ఉద్యోగం ఆశించి రాలేదు" ఫైలుమూసేస్తూ అన్నాడు.

"అయితే ఎందుకువచ్చినట్లు? ఆయన మర్యాదకు రమ్మని ఆహ్వానించగానే, మర్నాడు తెల్లవార కుండానే కొంపలు తగులపడిపోతున్నట్లు వచ్చి వాలడంలో నీ ఉద్దేశ్యమేమిటి?" కొంచం కఠినం గానే ప్రశ్నించింది.

'అహ్హహ్హ' అంటూ విలన్‌లాగా నవ్వాడు సారధి. ఈమాత్రం అర్థంచేసుకోలేవూ అన్నట్లుగావున్నాయి అతని చూపులు. 'నాకాకు అంతగా బెదిరిపోతున్నా వెందుకు? పైగా బింకం నటిస్తున్నావు. నీగాంభీర్య మంతా పులితోలుకప్పుకున్న మేకలాంటిదని నాకు తెలియదా హేళనగా ఒత్తిపలుకుతూ అన్నాడు."

"ఆనాడు నువ్వు చేసినతప్పు ఎడగవిప్పి విస్సు కాపెయ్యడానికి సిద్ధపడుతోంది తెలుసా?"

ఆమాట విన్న శాంతిగుండె ఒక్కక్షణం ఆగి. వెంటనే వేగంగా కొట్టుకోసాగింది, అంటె...ఏం చెయ్యాలని వచ్చావు? సూటిగా ప్రశ్నించింది

ఏం చెయ్యాలనా?" పెద్దపెట్టున నవ్వాడు. 'మన ప్రణయం నీభర్త చెవుల్లో వీనులవిందుగా విని పిద్దామనివచ్చాను నువ్వురాసిన ప్రయణలేఖలను మి శ్రీవారికి అంకితమిద్దామని వచ్చాను" వికటంగా మాట్లాడాడు

మూర్ఖుడా! ఇంతకు తెగించావన్నమాట అందు వల్ల నీకు ఒరిగేదేమీలేదు నీ అల్పబుద్ధికి నాయత

# మంచి రోజు

(49 వ పేజీ తరువాయి)

నీరజాక్షి జ్వరం పూర్తిగా తగ్గి పోయింది.

మధ్యాహ్నంపన్నెండు గంటలు దాటింది. ఎండ మిక్కుటంగా వుంది. దారిలో దూరంగా సుబ్బారావు బండి కనిపించింది. వెంకట్రావు బండి సుబ్బారావు బండిని సమీపించింది సుబ్బారావుపెళ్లాం గట్టిగా ఏడు స్తోంది. సుబ్బారావు కన్నీళ్ళు కారుస్తు న్నాడు.

వెంకటరావు బండి ఆపి సుబ్బా రావు బండిదగ్గరకి వెళ్ళాడు. వెంకట రావుని చూసి సుబ్బారావు బావురు మన్నాడు.

"వెంకటరావూ అంతా అయి పోయింది. నీమాట విన్నాను కాదు ఒక్కగానొక్క కొడుకునీ చేతులారా చంపుకున్నాను. తిథిఅనీ, నక్షత్రమనీ, మంచిరోజనీ, ఆఖరికి వచ్చేటప్పుడు మంచి శకునమనీ మూఢనమ్మకాల్లో పడి నా బాబు మరణానికి కారణ మయ్యాను." జుట్టుపీక్కుంటూ ఏడ్చాడు సుబ్బారావు.

సుబ్బారావుకి ఈ తెలివి ముందే వుంటే ఎంత బావుండును అను కున్నాడు వెంకటరావు. పుత్ర శోకంతో వున్న సుబ్బారావు భార్యని చూసి జాలిపడ్డాడు. రామచంద్రం శవాన్ని చూసి "సుబ్బారావు మూఢ నమ్మకాలకి ఏమీ తెలియని పసి వాడు చనిపోయాడుకదా" అనుకుని బాధపడ్డాడు వెంకటరావు మనసులో.

★

పెట్టుకొని ఆయనిచేతచివాట్లు తినకుండా మర్యాదగా వచ్చినదారినే వెళ్ళు" కళ్ళల్లో నిప్పులుకురిపించింది.

కాంతీ! పిచిపిచ్చిభ్రమలు పెట్టుకోకు. ఈ విషయం నీభర్తకు తెలిసిన మరుక్షణం నీ బ్రతుకేమవుతుందో ఆలోచించు నీభర్తేదో నిన్నునెత్తిన పెట్టుకుంటారనీ, నన్ను నిందిస్తారనే భ్రాంతిని వదులు. మూర్ఖుడైన నీభర్త..."

"సారధీ! ఆగు అంతటితో ఆయనను గురించి మాట్లాడే అధికారం నీకులేదు. వారికాలిగోటికి కూడా సమానంకాదు నువ్వు. వారి మనస్సుదాలా స్వచ్ఛమైనది. కల్మషాలు, కుయుక్తులు నీలాంటి వారికే చెల్లుతాయి పండంటి బ్రతుకులో నిప్పులు పొయ్యాలని వచ్చిన నిన్ను మన్నించి, ఆదరిస్తారనుకుంటే అది నీ భ్రమ. పాలవంటి ఆయన మనస్సులో విష బిందువు కలపకు. నా భర్తంటే ఎవరనుకున్నావు నువ్వూహించినంత నీచుడుకాదు. నా భర్త. శాగ్రత్తగా మాట్లాడు."

"కాంతీ! పెద్ద డైలాగ్సే కొడ్తున్నావే..." ఇకిలించాడు సారధి.

అసహ్యంగా ముఖం తిప్పుకుంది కాంతి. "సారధీ! అఖరిసారిగా చెప్తున్నాను. మర్యాదగా వెళ్ళిపో. ఆయన నిద్ర లేచేలోపుగా వెళ్ళిపో ఇక్కడినుంచి. ఇంక ఎప్పుడూ నా కంటికి కనిపించకు."

"ఓహో! వెళ్ళాలా! అంత తొందరగా వెళ్ళడానికే వచ్చాననుకున్నావా! ఈ విషయం తేల్చి మరీ వెళ్తాను. నిన్ను ఇప్పటికీ ప్రేమిస్తూనే వున్నాను. ఆనాడు నీ అమాయకత్వం నన్నాకర్షించింది. ఈనాడు నీ ఈ గడుసుతనమే నన్నాకర్షిస్తోంది."

"శివ శివా" అంటూ రెండుచేతులతో చెవులు మూసుకుంది కాంతి. "దుర్మార్గుడా! ఇప్పటివరకూ నిన్ను మనిషిగా మన్నిస్తూ, నీతోమాట్లడటం నాదే తప్పు. ఛీ ఛీ ఒక ఇల్లాలిని గురించి ఇల్లా మాట్లాడటానికి నీకు నోరెలా వచ్చింది! సిగులేదూ! ఏం. నే నానాడు బ్రతిమాలినప్పుడు ఈ ప్రేమ ఏ మూల దాక్కుంది! అజ్ఞానంలో, తెలిసీ తెలియని వయస్సులో చేసిన తప్పు అది. నువ్వు దుర్మార్గుడవని తెలిసికూడా నీతో పెళ్ళికి సిద్ధపడ్డాను. తెలియక చేసిన తప్పుకు తెలిసి దిద్దుకుందామనుకున్నాను. కానీ అనాడే మన్నావు! ఇల్లా ప్రేమించడం ఎన్నో సారని అడగలేదూ! ఇంకా ఎన్నెన్ని మాటలు వినిరావు! నువ్వసలు నన్ను ప్రేమించావా నిజంగా! మా నాన్నగారికి నే నొక్కదాన్నే కూతురని ఆస్తికోసం ఆశపడే నాటకమాడావు. నువ్వంటే నాకు పరమ అసహ్యం తెలిసిందా!" పళ్ళు పటపట కొరుకుతూ ఆవేశంతో ఊగిపోయింది కాంతి.

లోపలనుంచి సురేష్ తియ్యగా పిలిచాడు, "కాంతీ! మై స్వీట్ హార్ట్! వేర్ ఆర్ యు డార్లింగ్!"

"అఖరిసారిగా హెచ్చరిస్తున్నాను. మర్యాదగా వెళ్ళిపో ఇక్కడనుంచి" నెమ్మదిగా పలికి, గిరుక్కున వెనక్కి తిరిగింది. బద్ధకంగా ఆవలిస్తూ ప్రక్కమీదనుంచి లేచాడు సురేష్. "ఏం కాంతీ! ముఖం అల్లావాడిపోయిం దేమిటి! ఒంట్లోబాగుండలేదా! నీరసంగా వున్నావు. చెప్తే వినవుగా. విన్ననంతా క్షణం తీరుపాటు లేకుండా శ్రమ పడ్డావు" ఆప్యాయాన్ని కురిపిస్తూ దగ్గరగా వచ్చాడు సురేష్.

అప్రయత్నంగా కాంతి కళ్ళల్లో నీళ్ళుచిందాయి. ఇటువంటి ప్రేమమూర్తిని ఇంతకాలు పోగొట్టుకుంటుంది. అది తన దురదృష్టం. ఇంత ఆప్యాయాన్ని కురిపించే వ్యక్తి మరోనిమిషంలో తన ఉనికినే అసహ్యించుకుంటారేమో... ఆ భావనకే నిలువెల్లా వణికిపోయింది కాంతి.

భార్యముఖంలో భావాలు చదవడానికి ప్రయత్నించాడు సురేష్.

బ్రష్ అందిస్తూ మెల్లగా పలికింది. "సారధి వచ్చాడు. వరండాలో కూర్చున్నాడు."

"ఓ అల్లాగా. అయితే నువ్వు అతనితో మాట్లాడుతూవుండు. తొందరగా ముఖం కడుక్కొని వస్తాను." చెప్పులేసుకుని బాత్‌రూమ్‌లోకి నడిచాడు సురేష్.


ముఖం తుడుచుకుంటూ గదిలోకి ప్రవేశించాడు సురేష్. కాంతి దీర్ఘంగా ఆలోచిస్తూ, చెక్కిటచెయ్యి చేర్చుకుని మంచంచివర కూర్చుంది. అమావాస్య నాటి ఆకాశంలాగా కళావిహీనంగావుంది ఆమె వదనం.

"కాంతీ! కాఫీ తెస్తావుగదూ!" అంటూ వరాండాలోకి వెళ్ళిపోయాడు సురేష్. కాఫీకప్పులతో వరాండాలో పాదం పెట్టింది కాంతి.

"కాంతీ! అల్లా కుర్చీలోకూర్చో" సీరియస్‌గా అన్నాడు సురేష్, నీరసంగా, నిస్సత్తువగా కుర్చీలో

సంక్రాంతి ముగ్గు

"పూలబుట్ట"



—గొట్టిపాటి లీలావతి, అనంతపురం

కూలబడింది కాంతి.

"కాంతీ! సారధిగారు చెప్పేది ఎంతవరకు నిజం?' న్యాయవాది దోషిని నిలబెట్టి ప్రశ్నిస్తున్నట్లుగావుంది.

"ఏమిటది?' పగిలిపోతున్న గుండెను చిక్కబట్టుకుంటూ అడిగింది.

"అదే కాంతీ! నీ పెళ్ళికాని ముందు మనిద్దరి పరిచయం మనద్దరం పెళ్ళి చేసుకుందామనుకోవడం ..." మాటలు అందిచ్చాడు సారధి.

గుండెల్లో గునపం దిగబడినట్లయింది కాంతికి. గుండెల్లో ఏదో బరువు, బాధ మంటా అలలు అలలుగా ఎగిసి పడుతున్నాయి. చెవుల్లో హోరు బయలుదేరింది తలవంచుకుని శిలా ప్రతిమలా వుండిపోయింది.

"చెప్పు కాంతీ, ఇందులో నిజమేమిటో, నేను తెలుసుకోవాలి." లాలనగా భార్యను అడిగాడు సురేష్, భర్త లాలనకు అంతవరకూ అణచిన దుఃఖం ఒక్కసారి పైకి ఉబికింది.

"నిజమేనండీ' అంటూ రెండు చేతులతో ముఖాన్ని కప్పుకుని విలపించసాగింది

"అయితే...అయితే ఈ పెళ్ళి పెద్దల బలవంతంమీద జరిగిందా కాంతీ? నీ ఇష్టానికి వ్యతిరేకంగా, నీ మనస్సును చంపుకుని ఈ మనువాడావా కాంతీ'" వికల మనస్కుడై అడిగాడు సురేష్

భర్త ముఖంలోని బాధా వీచికలు చూడగానే, కాంతి హృదయం విలవిలా తన్నుకుంది. 'లేదండీ. లేదు. మన వివాహానికి మా తల్లిదండ్రుల బలవంతమేమీలేదు. నేను మనస్ఫూర్తిగా ఇష్టపడే పెళ్ళి చేసుకున్నాను. నన్ను నమ్మండి." బోరుమని విలపిస్తూ సురేష్ పాదాలమీద వాలిపోయింది కాంతి. "కానీ అది ప్రేమకాదు వయస్సులో వుండే సహజమైన ఆకర్షణ తెలిసీ, తెలియని వయస్సులో, ఎదిగీ ఎదగని మనస్సుతో ఆ ఆకర్షణకు లొంగిపోయ్యాను. కానీ మా స్నేహం మాత్రం ఎన్నడూ హద్దులు మీరలేదు. మీరు నన్ను నమ్మినా సరే, నమ్మకపోయినాసరే జరిగిన నిజం ఇది మా ప్రేమ విషయం నాన్నగారికి చెప్పేసాను. మా నాన్నగారు సారధిని పిలిచి మాట్లాడారు మమ్మల్నిద్దర్నీ ఆశీర్వదిస్తామన్నారు - కానీ ఒక్క షరతుమీద - 'నువ్వు మా అమ్మాయిని హృదయపూర్వకంగా ప్రేమిస్తే, పెళ్ళి చేసుకోవడానికి మా అభ్యంతరం ఏమిలేదు. కానీ మా వద్దనుంచి పైసా కట్నం కానీ, అల్లుడి లాంఛనాలు కానీ ఆశించకూడదు.' నిజంగా అతనికి కావలసినది నేను కాదు మా నాన్నగారి డబ్బుమీదా ఆస్తిమీదా వ్యామోహం. అని దక్కదని తెలిసిన మరుక్షణం, నన్ను నిందించి చల్లగా తప్పుకున్నాడు. జరిగిన విషయం ఇది' వెక్కిళ్ళమధ్య నుంచి ఒక్కొక్కమాటే బయటపెట్టింది. ఆ మాటలన్నీ దీర్ఘంగా విన్నాడు సురేష్. కొంతసేపటి వరకూ నిశ్శబ్దంగా వుండిపోయ్యారు. కానీ అతనికి ఆగ్రహం కలిగినట్లు అరుణవదనం దాల్చిన అతని వదనమే స్పష్టం చేస్తోంది నిశ్శబ్దాన్ని చీలుస్తూ శాంతంగా మాట్లాడాడు సురేష్. సారధిగారూ, తెలియక నావల్ల పొరపాటు జరిగింది. తెలిసిన తరువాత ఆ తప్పును దిద్దుకోవడం మానవుల ధర్మం. కనుక మీరు మనస్ఫూర్తిగా అంగీకరిస్తే, కాంతికి, మీకూ వివాహం జరిపించి, ఈ ప్రణయాన్ని పరిణయంగా మార్చడానికి నా అభ్యంతరం ఏమిలేదు కాంతి సుఖపడటంకంటె నేనుకోరేదేముంది? కాంతి మిమ్మల్ని ఎంతగా ప్రేమించిందీ. మీ రెంతగా ఆమెనూ ప్రేమించిందీ ఇందాకటి నుంచీ నాక్కచెప్పారుకదండీ - ఏమంటారు మరి?

ఆ మాటలకు ప్రక్కలో బాంబు పేలినట్లు అదిరిపడ్డాడు సారధి మనిషి నిలువెల్లా కంపించిపోయ్యాడు. నోట మాటరాలేదు.

"ఏమండీ." కెవ్వున కేకవేసి తూలిపోయింది కాంతి, "మీరేనా ఈ మాటలంటున్నది? ఇంతేనా మీరు నన్ను అర్థం చేసుకున్నది? చివరికి ఇదా మీ నిర్ణయం? తాళికట్టిన భర్తే పరాయి వ్యక్తికి తన భార్యను అప్పగించడం లోకంలో ఎక్కడయినా వుందా? మీ మంచితనానికి హద్దులు లేకుండా ఇల్లా చేసినా, నా మనస్సు తెలుసుకోవల్సిన పని లేదా మీకు? నన్నింత నీచంగా మీరెల్లా ఊహిస్తున్నారు? మీ ప్రేమా, మీ కరుణా మీ మమతా ఎక్కడకు పొయ్యాయి కానండీ తప్పుచేసాను. ఆ తప్పును కప్పిపెట్టి మీ జీవితంలోకి ప్రవేశించాను. అందుకి శిక్షించండి. కాదనను. కానీ, ఏమండీ ఆ శిక్ష ఇంత నిర్దాక్షిణ్యంగా విధించవద్దండీ నేను భరించలేను. జీవితంలో ఆడదానికి ఒక్కసారే పెళ్ళి జరుగుతుంది, మీరే కాదన్ననాడు నేను మరెవ్వరికీ చెందను. ఇది నిజం మీరేవద్దన్ననాడు, నాకు ఇంక బ్రతుకేవద్దు ఈ దుర్మార్గుడి మాటలు నమ్మి, నన్ను అన్యాయం చెయ్యకండి. మీకు ఇష్టంలేకపోతే, మీ జీవితంలోంచి తప్పుకుంటాను, అంతేకానీ మరింకో ఆలోచనే నా మనస్సులోలేదు" నీటిలోంచి బయటపడ్డ చేపపిల్లలాగా విలవిలా తన్నుకుంటోంది.

"ఏం మిస్టర్? ఉలకవు పలకవు?" సారధి కన్నుల్లోకి గుచ్చిచూస్తూ అడిగాడు సురేష్.

"ఏమయ్యోయ్ ఏమనుకుంటున్నావు నేనంటే? సంవత్సరం కాపురంచేసిన నీ భార్యను నాకు కట్టబెట్టాలని చూస్తున్నావా? నేను కాంతిని ఎంత మాత్రం పెళ్ళి చేసుకోను" ఖండితంగా, మొండిగా తెగేసిచెప్పాడు సారధి ఆ మాటలు వినగానే పడగవిప్పిన పాములా బుసకొట్టాడు. తోక త్రొక్కిన నాగులా ఉవ్వెత్తున లేచాడు సురేష్.

"యూ సుపిడ్ ఏమిటి నీ ఉద్దేశం? నీభార్యను ప్రేమిందానంటూ, ప్రేమలేఖల పైఇతో, ఇంత పెందరాలే పరుగెత్తుకొచ్చిన కారణమేమిటి? ఆడపిల్లల మనస్సులతో, జీవితాలతో ఆటలాడె బద్మాష్ నువ్వు ఎంత సాహసం నీకు? తాళికట్టిన భర్తతోనే ధైర్యంగా భార్యమీద చెప్పగలిగిన నువ్వసలు మానవత్వమున్న మనిషివేనా, నేను నిద్రపోతున్నాననుకుని కాంతిని బెదిరించి చూశావు. కాంతిని బ్లాక్ మెయిల్ చెయ్యాలనీ ఇల్లా అడుగుపెట్టావు. నీ ప్రతి మాటనూ శ్రద్ధగా ఆలకించాను. కాంతి నిన్నెంతగా ద్వేషిస్తోందో. నువ్వంటె ఎంత అసహ్యమో కూడా గ్రహించాను. అమాయకురాలైన ఆడపిల్ల కాళ్ళమీదపడి ప్రాధేయపడి నప్పుడు నువ్విలా ప్రేమించడం ఎన్నోసారి అని అడుగుతావురా రాస్కెల్. అదేప్రశ్న నిన్నుఅడుగుతున్నాను. నువ్విలా ఎంతమంది ఆడపిల్లల జీవితాలతో ఆటలాడావు? ఎంతమంది బ్రతుకులు మట్టిపాలు చేశావు? నువ్వు ..నువ్వసలు నిజంగా కాంతిని ప్రేమించిన మనిషివయితే కాంతి సుఖాన్ని

## అప్పుడే

### యం. ఉమాకాంత్

అంతులేని ఆశానిరాశల మధ్య
ఆనంద, విషాదాల మధ్య
ఆవేదన. ఆరాటాల మధ్య
అడకత్తెరలో పోకచెక్కలానలుగుతూ
అగమ్యపు అంధకారపు బాటల్లో
అంధుడిలా సాగుతూ
అభాగ్యుడిలా ఆక్రోశిస్తూ
అనామకుడిలా అంతరంగంలో
భావిస్తూ
అయోమయంలో అల్లల్లాడిపోతూ
అవినీతికి దాసోహమంటూ
అన్యాయానికి తలవంచుతున్న
అమాయక సోదరుడా!
ఆక్రోశించకు!
ఆరాటపడకు!
ఆవేశ పడకు!
ఆగు ఆగి ఆత్మవిమర్శ చేసుకో!
అచంచల ధైర్యంతో
అకలంక స్థైర్యంతో
అకుంఠిత దీక్షాదృఢసంకల్పాలతో
అనుకుల గతుకుల బాటనుండి
నీ బ్రతుకుని మళ్ళించు!
అడుగు ముందుకువేసి
అభ్యుదయంలోకి
అత్యుత్సాహంతో పయనించు!
అప్పుడే నీవు అమందానందాన్ని
అందుకుంటావు!
అప్పుడే నీవానంద గీతికల
నాలపిస్తావు!

★

క్షేమాన్ని కోరుతావు అంతేకానీ, ఇల్లా పండంటి బ్రతుకును పగబట్టి పాడుచెయ్యాలని శపథంపట్టవు. నాకు ఆగ్రహమొచ్చి, కాంతిని కాలదన్నితే-నీలువుగా కాంతిజీవితం సర్వనాశనంచేసేది నువ్వుకాదూ ఇదేనా ప్రేమంటే? ప్రేమించిన వ్యక్తికోసం నువ్విచ్చే ప్రతిఫలం ఇదన్నమాట ధూర్తుడా ప్రేమంటే అర్థం తెలుసురా నీకు? అజ్ఞానంలో తెలిసీ, తెలియని వయస్సులో అమాయకంగా చేసిన పొరపాటు అది. చిన్నతనంలో దొర్లిన ఈ పొరపాటు, ఆమె జీవితాన్నే సర్వనాశనం చెయ్యడానికి వీల్లేదు. పొరపాట్లు చెయ్యడం మానవ సహజం. గోరంతను, కొండంతలుగా ఊహించుకుని, అనుమానాలతో, ఆవేదనతో జీవితాన్ని దుర్భరం చేసుకునేంత బలహీనుడిని కాదు మిష్టర్ సారధీ! జాగ్రత్తగా విను నేను చెప్పేది కాంతి నా ఇల్లాలు నువ్వేకాదు, నీ తల్లో జేజెమ్మకూడా కాంతిని నా నుండి వేరు చెయ్యలేరు. నువ్వెన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా నా మనస్సు మారదు నా కాంతి ఏమిటో నాకు బాగా తెలుసు కాంతి నా జీవితంలో ప్రవేశించిన మరుక్షణంనుంచీ నన్నెంత గాఢంగా ప్రేమించిందీ, నా కోసం ఎంత ఆరాటపడేదీ, భర్తగా నన్నెలా ఆదరిస్తుంది నా హృదయానికి బాగా తెలుసు భార్యను నమ్మలేని హీనస్థితిలోకి దిగజారలేదు నేను నువ్వసలు ఏమి ఆశించి వచ్చావు? కాంతిని బ్లాక్ మెయిల్ చెయ్యాలని వచ్చావా, లేక కక్షకట్టి కాంతి సుఖాన్ని చూడలేక ఆమె నిండు జీవితాన్ని సుడులు తిరిగే నదిలోకి తొయ్యాలనుకుని వచ్చావా? జాగ్రత్తగా వుండు దుర్మార్గుడా! నీ ఆటలు ఇక్కడ సాగవు. ఇంక ఎప్పుడూ ఈ ఇంటి గడప తొక్కకు నా మాట మీరి వచ్చావో, నీ అంతు తేలుస్తాను. జాగ్రత్త దర్టీ క్రీచర్. యూజ్‌లెస్ ఫెలో! గెటవుట్ అనే సురేష్ కళ్ళనుంటి అగ్నిజ్వాలలు ప్రజ్వలిస్తున్నాయి.

కాంతి విస్మయంగా, విభ్రమంగా మౌనంగా నిలబడి చూడ సాగింది.

పొరపాటయింది. మన్నించండి వస్తానింకా" వినీ వినిపించకుండా గొణుక్కుంటూ కాలు బయటకు వేసాడు సారధి.

"ఏయ్ మిస్టర్, ఒక్కనిమిషం ఆగు, నీ చేతిలోవున్న ఆఫైలు నీ కెప్పుడూ ఉపయోగించదు. దానివల్ల నీకులాభించేదేమిలేదు మర్యాదగా దాన్ని ఇక్కడే వదలేసివెళ్ళు" కోపంగా హూంకరించాడు సురేష్

"ఛీ! ఛీ! ఏం మనిషివి? చవటవాజమ్మ. బుద్ధి గడ్డితిని వచ్చాను." చేతిలో ఫైలు నేలకేసికొట్టి. సణుక్కుంటూ వెళ్ళిపోయ్యాడు.

ఆఫైలుకు అగ్గిపుల్లగీసి అంటించి, ఆకాగితాలన్నీ పూర్తిగా తగలబెట్టాడు సురేష్.

భర్త తీవ్రస్వరానికి. అస్తమిస్తున్న సూర్యబింబంలాంటి అతని ఆకారాన్నిచూచి గజగజా వణికిపోయింది కాంతి కాంతిమనస్సులో వేదనను అర్థంచేసుకుని ఫక్కుననవ్వాడు సురేష్

చేతులుచాస్తూ మందస్వరాన, అతిమధురంగా పిలిచాడు. "కాంతి ఇల్లారా, పిచ్చిదానా, బెంగ దేనికి?" కాంత బెదురుగా ఒక్కొక్క అడుగువేస్తూ, భర్తచేతుల్లో వాలిపోయింది, భర్తగుండెల్లో తల దాచుకుని, వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

కాంతి ముంగురులు మృదువుగా సవరిస్తూ అన్నాడు సురేష్. "ఎందుకా కన్నీళ్ళు కాంతీ? నిన్నునేను అపార్థంచేసుకోలేదు. అనుమానించలేదు. నాకంఠంలో ప్రాణంవుండగా నాకాంతి నాకు దూరంకాదు. మనల్ని మృత్యువుతప్ప మరేశక్తి విడదియ్యలేదు, ఇది నమ్ము కాంతీ కాంతిలేని జీవితం నాకు అక్కరలేదు. కాంతిని దూరంచేసుకుని అశాంతితో నేను బ్రతకలేను. చేతులారా కాంతిని కాలదన్నే బుద్ధిహీనుడను కానునేను. నిన్ను వదలుకుని, మనోవ్యధతో స్వర్గంలాంటి జీవితాన్ని నరకంగా మార్చుకోలేను. నా తోడూనీడా నువ్వేగా కాంతీ? జీవితమంతా మనిద్దరం ఇట్లాగే కలిసి మెలిసి ఒకరికలలు ఆశలు మరొకరు పంచుకుంటూ కమ్మని బ్రతుకులు గడపాలి"

భర్త మృదువాక్యాలకు పరవశించిపోతూ, భర్త కౌగిట్లో గువ్వపిట్టలా ఒదిగిపోయింది కాంతి

★

సంక్రాంతి ముగ్గు

— సుహాసిని - రాజమండ్రి.

